TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU






ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 10 గురువారం 12 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209

## ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో

# సీఎం కీలక ప్రకటన



హైదరాబాద్, (సెప్టెంబర్ 11) : ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమీలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్‌ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు

మిగతా 2లో...

## రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై

# అమిత్ షా ట్వీట్

న్యూఢిల్లీ, (సెప్టెంబర్ 11) : కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. "దేశవ్యతిరేకంగా మాట్లాడటం, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు అండగా నిలవడం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది... జమ్మూ కాశ్మీర్‌లో జేకేఎన్‌సి దేశ వ్యతిరేక, రిజర్వేషన్ వ్యతిరేక ఎజెండాకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తున్నారు.. రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై



భారతదేశానికి వ్యతిరే కంగా మాట్లాడుతూ దేశ భద్రత, మనోభావాలను దెబ్బతీస్తున్నారు... భాష నుండి భాష, ప్రాంతం నుండి ప్రాంతం, మతం నుంచి మతానికి వివక్ష గురించి మాట్లాడటం రాహుల్ గాంధీ విభజన ఆలోచనను తెలియజేస్తుంది" అని అన్నారు.దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ మరోసారి

మిగతా 2లో...

## వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసింది



అమరావతి, (సెప్టెంబర్ 11) : ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం

మిగతా 2లో...



## అటు పాకిస్థాన్, ఇటు ఢిల్లీ

# భూకంపంతో వణికిన ప్రజలు

పాకిస్థాన్‌తో పాటు, ఉత్తర భారతదేశాన్ని భూకంపం వణికించింది. ఇవాళ మధ్యాహ్నం 12:58 గంటలకు 5.8 తీవ్రతతో పాక్‌లో భూకంపం సంభవించింది. ఇస్లామాబాద్, పెషావర్,

2లో

## కేజ్రీవాల్‌కు

# మళ్లీ నిరాశ

### జ్యుడీషియల్ కస్టడీని పొడిగించిన కోర్టు




ఢిల్లీ, (సెప్టెంబర్ 11): ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని సెప్టెంబర్ 25 వరకు పొడగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో మంజూరైన జ్యుడీషియల్ కస్టడీ గడువు నేటితో ముగిసింది. దీంతో కేజ్రీవాల్ తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ముందు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీని రూపొందించి అమలు చేసి కేజ్రీవాల్ నేరపూరిత కుట్రలో భాగస్వామి అయ్యారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తన తాజా చార్జిషీట్‌లో ఆరోపించింది. 2021 మార్చిలో మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియా నేతృత్వంలో పాలసీని రూపొందించారని, దానికి కేజ్రీవాల్ మద్దతుగా నిలిచారని సీబీఐ పేర్కొంది. అయితే సీబీఐ వాదనలను ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది."లిక్కర్ స్కాం పేరు చెబుతూ.. నిందితుల నుంచి ఇప్పటి వరకు ఒక్క పైసా రికవరీ ఎందుకు చేయలేదు? 500 మంది సాక్ష్యులను విచారించి, 50 వేల పేజీల పత్రాలను దాఖలు చేసినప్పటికీ, ఏ ఒక్క ఆప్ నాయకుడు అవినీతి చేసినట్లు నిరూపించలేదు" అని పార్టీ ఓ ప్రకటనలో విమర్శించింది. కాగా, ఇదే కేసులో

2లో




## చంద్రబాబును ఇప్పుడు వరద బాధితులు

# దేవుడిలా కొలుస్తున్నారు

విజయవాడ, (సెప్టెంబర్ 11) : సత్యసాయి సేవా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఏడు వేల మందికి బియ్యం, కందిపప్పు, పంచదార ఇతర వస్తువులను అందజేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, సత్యసాయి ట్రస్ట్ రత్నాకర్ ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున అనేక కార్యక్రమాలు చేశామన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు బాధితులకు అండగా నిలిచాయన్నారు. సత్య సాయి సేవ

మిగతా 2లో...

## అంకుశం సినిమాలో రామిరెడ్డికి పట్టిన గతే కేసీఆర్‌కు పట్టేది..



హైదరాబాద్, సెప్టెంబర్ 11: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం

మిగతా 2లో...

## ఉప ఎన్నికలు వస్తాయని ఆ ఎమ్మెల్యేలు భయపడుతున్నారు..

హైదరాబాద్, సెప్టెంబర్ 11: తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10మంది ఎమ్మెల్యేలు వణికిపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పూటకో పార్టీ మారే దానం నాగేందర్ బిచ్చగాడు, చీటర్ అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన



తీర్పును వెంటనే అమలు చేయాలంటూ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద ఇవాళ

2లో

## సీఎం కోరినా బెంగాల్లో దుర్గాపూజను ఎవరూ జరుపుకోరన్న ట్రైనీ డాక్టర్ తండ్రి!

కోల్‌కతా, (సెప్టెంబర్ 11) : ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య కేసులో సీఎం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలు విమర్శలు ఎదుర్కొంటున్నారు. వైద్యుల నిరసన కొనసాగుతుండడంతో ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బాధితురాలి తండ్రి మమతపై తీవ్ర




2లో

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# మందుల కొరత



నల్గొండ, సెప్టెంబర్ 11: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతతో పాటు సిబ్బంది సమస్యలు బాగా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం నల్గొండ బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ మాట్లాడుతూ.. వరుస వర్షాలతో వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్నాయని.. గ్రామాలకు వైరస్

మిగతా 2లో...

# సంపాదకీయం

## మొదటిసారి బిడ్డను చేతిలోకి తీసుకున్న అనుభూతి!

నేను ప్రచురించిన, నా పేరుతో వచ్చిన మొదటి పుస్తకం, సాహిత్యానికి సంబంధించిన పుస్తకం 'అతడు – ఆమె: మనం' అనే సాహిత్య విమర్శ పుస్తకం. ఆ పుస్తక రచన, ప్రచురణ అన్నీ ఆ రోజుల్లో అనుకోకుండా జరిగి పోయాయి. ఆ పుస్తకం 1983లో ప్రచురించాను. 1981, 82 సంవత్సరాలలో ఆంధ్రజ్యోతిలో ఉప్పల లక్ష్మణరావు ఆత్మకథ 'బతుకు పుస్తకం' ధారావాహికంగా ప్రచురించారు. అందులో ఆయన తన నవల 'అతడు – ఆమె' గురించి నిరాశా జనకంగా రాశారు. ఆ పుస్తకానికి సరైన సమీక్షలు, విమర్శలు రాలేదని, సరైన చర్చ జరగలేదనీ దిగులు పడ్డారు. 82లో 'బతుకు పుస్తకం' పూర్తయ్యాక నేను కొందరు మిత్రులతో కలిసి బరంపురం వెళ్ళి లక్ష్మణరావు గారింట్లో నాలుగు రోజులున్నపుడూ ఆయన 'అతడు – ఆమె'ను తెలుగు పాఠకులు, విమర్శకులు చర్చించలేదని అన్నారు. అది నాకు చాలా ఇష్టమైన నవల. దాని గురించి నేను ఎందుకు రాయకూడదూ అనుకున్నాను. 'అతడు – ఆమె' గురించి విమర్శ గానీ, ప్రశంస గానీ రాయాలంటే జాతీయోద్యమం గురించి, కమ్యూనిస్టు ఉద్యమపు తొలినాళ్ళ గురించి, స్త్రీ పురుష సంబంధాల గురించీ చాలా అధ్యయనం చేయాలి. అప్పుడు నేను లెక్చరర్‌గా పని చేస్తున్న వి.యస్.ఆర్ కళాశాలలో ఎంతో మంచి లైబ్రరీ ఉండేది. ఆరు నెలల పాటు ఆ లైబ్రరీలో కూచుని 'అతడు – ఆమె: మనం' రాయటం పూర్తి చేశాను. అంతలో బరంపురం నుంచి 'బతుకు పుస్తకం' ఆవిష్కరణ సభలో మాట్లాడమని పిలుపు వచ్చింది. ఆ సభలో గంట సేపు 'అతడు – ఆమె' నవల గురించి మాట్లాడాను. లక్ష్మణ రావు గారు పొంగిపోయారు. మరో మూడు నెలలకు 'అతడు – ఆమె: మనం' పుస్తకం ఆయన చేతిలో ఉంచి నమస్కరించాను. తన జీవిత కాలంలో 'అతడు – ఆమె' గురించి అంత మంచి, పెద్ద పుస్తకం చూడగలనని అనుకోలేదని లక్ష్మణరావు గారు చాలా సంతోషించారు. ఆయను సంతోషపెట్టానని నేనూ. ఐతే పుస్తకం రాయటం నా చేతిలో పని – కానీ ప్రచురించటం ఎలా? నాకు అను భవం లేదు. పైగంబర కవిత్వం ప్రచురణ బాధ్యతలు సుగమ్ బాబు, దేవిప్రియ చూశారు. నా రాజకీయ రచన 'సాంస్కృతిక విప్లవం – మావో' పుస్తక ప్రచురణ కూడా నా ప్రమేయం లేకుండా జరిగింది. కానీ 'అతడు – ఆమె: మనం' రాసే నాటికి నేను తెనాలిలో చాలా ఒంటరితనంలో ఉన్నాను. డబ్బు సమస్య కాదు. పదేళ్ళ నుంచీ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. కానీ ప్రింటింగ్ ఎవరు చేస్తారు? ఎవరు ఆ బాధ్యత తీసుకుం టారు? విజయవాడలో నేను 'కరుణక్కా' అని పిలిచే డాక్టర్ కరుణ గారు శ్రీశ్రీ విశ్వేశ్వరరావు గారి గురించి చెప్పినట్లు గుర్తు. ఆయన అప్పుడే ప్రింటింగ్ ప్రెస్ పెట్టారు. నా పుస్తకమే మొదటి పుస్తకంగా ఆయన చేతిలోకి వెళ్ళింది. నాకు ప్రూఫ్ రీడింగ్, కవర్ పేజీ ముద్రణ ఇవేమీ తెలియవు. అన్నీ విశ్వేశ్వరరావు గారి బాధ్యతేనని చెప్పాను. ఆయన పుస్తకాన్ని ముద్రించి నా చేతిలో పెట్టారు. అప్పటికి నాకు ఇద్దరు పిల్లలున్నా, మొదటిసారి బిడ్డను చేతిలోకి తీసుకున్న అనుభూతి– ఆ పుస్తకం చదివి కరుణక్క ఎంత మంచి ఉత్తరం రాసిందో! డాక్టర్ హేమా పరిమి ఎంత ప్రేమగా ఆలింగనం చేసుకుందో. చదివినవారంతా ప్రశంసల వర్షం కురిపించారు. కృష్ణాబాయి గారు "దీనికే నీకు పిహెచ్‌డి డిగ్రీ ఇవ్వొచ్చు" అన్నారు. అదంతా నవల గొప్పదనమేగాని నా గొప్పదనం కాదని నాకు తెలుసు. ఆ పుస్తకం ఎన్నో ముద్రణలు పొందింది, ఇప్పటికీ మార్కెట్‌లో ఉంది. అందులో కొంత భాగాన్ని 'అతడు – ఆమె'ను పునర్ముద్రించినపుడు ఆ నవల 'వెనక మాట'గా ప్రచురించారు విశాలాంధ్రవారు. అన్ని విధాలా నాకు సంతోషాన్నీ, చిన్నపాటి గర్వాన్నీ కలిగించిన పుస్తకం నా మొదటి పుస్తకమే. ఆ తర్వాతంతా వివాదాలమయమే నా సాహిత్య జీవితం.

అప్పుడు తెలియదుగానీ interdiciplinary పద్ధతిలో సాహిత్య విమర్శ తెలుగులో మొదలుపెట్టింది ఆ పుస్తకమే నని ఇపుడనిపిస్తుంది.

ఒక చిన్న పిడకల వేట– ఆ పుస్తకంలో లోపాలు చూపాలనే పట్టుదలతో ఒక విప్లవ మేధావి అన్నట్టుగా నాకు విజయవాడ మిత్రులు చెప్పారు. నేను ఆ పుస్తకంలో ఒక గొప్ప సన్నివేశాన్ని వివరిస్తూ "అది చదువుతున్నపుడు లక్ష్మణరావుగారి పాదాలకు నమస్కరించాలనిపిస్తుంది" అని ఉద్వేగంగా రాశాను. నన్ను నేను నిలువరించుకోలేక రాసిన మాట అది. విమర్శలో అది కూడదేమో– కానీ విమర్శ ఉద్వేగం గురించి రాలేదు. "పాదాలకు నమస్క రింటం ఫ్యూడల్. ఓల్గా దానిని ప్రోత్సహిస్తుందా," అని అన్నారట. అది విని నేను మిత్రులతో మరి గద్దర్ అమర వీరులకు "పాద పాదాన పరి పరి దండాలు" అని పాడటం, మనందరం ఉద్వేగంగా వినటం ఇదంతా ఫ్యూడలే కదా అన్నాను. అందరం నవ్వుకున్నాం. నిజమే

## హైకోర్టు తీర్పుపై బిఆర్ఎస్ హర్షం

హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్డు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్డు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్డు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

## తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు

హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నిగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు. అనర్హత వేటు విషయంలో కాలయాపన చేస్తే అపహస్యం కాక తప్పదని విమర్శలు చేశారు. మూడు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలతో మిగతా వారిపై కూడా నిర్ణయం తీసుకుని వేటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తెలిపారు.

## వైద్యురాలి తండ్రి ఆరోపణలు ఖండించిన సీఎం మమత.. ఇదంతా కుట్ర

ప్రయత్నించలేదన్నారు. అయినా నగదు ఇవ్వడం ద్వారా ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేమన్నారు. హత్యాచార ఘటనతో విగత జీవిగా మారిన 32 ఏళ్ల ట్రైయినీ వైద్యురాలు చిరస్థాయిగా నిలిచి ఉండేలా.. ఆమె స్మారకార్థం ఏదైనా చేయాల్సి ఉందని సీఎం మమతా స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మృతురాలి కుటుంబ వైపునే ఉందని ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వైద్యురాలి హత్యాచార ఘటన అనంతరం రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు ఆ సమయంలో కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ పదవికి రాజీనామా చేసేందుకు ఐపీఎస్ అధికారి వినీత్ గోయెల్ సిద్ధపడ్డారన్నారు. కానీ మరికొద్ది రోజుల్లో కోల్‌కతా మహానగరంలో దసరా ఉత్సవాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలపై అవగాహన ఉన్న వ్యక్తి ఆ పదవి నుంచి వైదొలిగితే ఎలా అని ఆయన్ని ప్రశ్నించానని సీఎం మమతా బెనర్జీ ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. ఈ హత్యాచార ఘటన వెలుగులోకి వచ్చిన నాటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతురాలి తల్లిదండ్రులు తమ ఆకోశ్రం వివిధ సందర్భాల్లో వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. తమ కుమార్తె మృతదేహాన్ని చూసేందుకు ఆసుపత్రిలో మూడు గంటల పాటు వేచి చూడాల్సి రావడం.. మృతదేహాన్ని తమకు అప్పగించే సమయంలో ఓ సీనియర్ పోలీసు అధికారి నగదు తమకు ఇచ్చారని.. అయితే తాము దానిని తిరస్కరించామని మృతురాలి తండ్రి గత వారం ఆరోపించిన విషయం విధితమే.

## హైకోర్టు తీర్పు... పార్టీ మారిన వారికి చెంపపెట్టు

ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగాఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

కారణమన్నారు. 39 ఏళ్ల క్రితం చట్టం వచ్చినా అందులో లోసుగులు ఉండడం కొందరికి ఉపయోగంగా మారిందని తెలిపారు. ప్రధాని మోదీ అన్నీ నీతిలే చెప్తారని.. ఎన్నో చట్ట సవరణలు తెచ్చిన మోడీ ఈ చట్ట సవరణ చేయరని మండిపడ్డారు. శాసనసభ స్పీకర్ కోర్టుతో చీవాట్లు తినాలా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ఖర్గే మాటలను తెలంగాణ స్పీకర్ వినకుండా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని రాజకీయ పార్టీలు పట్టుబట్టి 10వ షెడ్యూల్ రద్దు చేయాలన్నారు. స్పీకర్‌కు 4, 6 వారాల్లో నిర్ణయం తీసుకునేలా చట్ట సవరణ చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే 10వ షెడ్యూల్ రద్దు చేయకుంటే ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు గౌరవం కోల్పోతారన్నారు. ఆనాడు చట్టం తెచ్చినప్పుడు రాజీవ్ గాంధీ ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదన్నారు. చట్టంలో ఏ నేత తప్పు చేయకుండా చేయాలని.. తప్పు చేసే ఆస్కారం ఉండకుండా చూడాలని మాజీ ఎంపీ వినోద్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.

## పార్టీలు మారడం ప్రజాస్వామ్య విరుద్ధం

తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోందని లక్ష్మణ్ అన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ మాత్రమే చేశాం

హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

## తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ' మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో పాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిఎలొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

### అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన

# మాజీ ఎంపిటిసి దయాకర్




ఈఓపిఆర్డీ నర్సింగరావుని సన్మానిస్తున్న మాజీ ఎంపిటిసి దయాకర్




పంచాయితీ కార్యదర్శి లింగయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపిటిసి దయాకర్

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు: స్టేషన్ ఘనపూర్ మేజర్ గ్రామా పంచాయితీకి నూతనంగా విచ్చేసిన అధికారులకు ఎంపిటిసిల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు సింగపురం దయాకర్ శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం గ్రామా పంచాయతీకి విచ్చేసిన స్టేషన్ ఘనపూర్ ఈఓపిఆర్డీ నర్సింగరావుని,నూతనంగా బదిలీపై విచ్చేసిన పంచాయితీ కార్యదర్శి చుక్క లింగయ్యను మాజీ ఎంపిటిసి సింగపురం దయాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇక్కడ పంచాయితీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎదునూరి సత్యనారాయణను కూడా ఈ సందర్భముగా శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాతంగి కుమార్,పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితలు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ఉండండి

### -జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** బుధవారం స్థానిక కార్యాలయంలో వరద బాధిత లకు బియ్యం, నిత్యావసర సరుకులతో పాటుగా వంట సామాన్లు, స్టీల్ సామాన్లు, చాపలు ,బ్లాంకెట్స్ తదితర వస్తువులు జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్, రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్, రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, మోతి మస్జిద్ ఇమామ్ సాబ్ మౌలానా అబ్దుల్ ఘని వరద బాధిత లకు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం నగర పరివాహకం లోని మున్నేరు నది వరద ముంచెత్తి నీటిలో పూర్తిగా మునిగిపోయి నిరాసులైన వివిధ వాసులకు గత వారం రోజులుగా జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో నిరంతరంగా వరద బాధితలకు సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ విపత్తు చాలా బాధాకరమని చాలా మంది నిరాశ్రులయ్యారని వారి సహాయార్థం నిత్యవసర సరుకులతో పాటుగా ఇతర వస్తువులకు సంబంధించిన కిట్టు అందిస్తున్నామని అన్నారు. భూ వాసి పై దయ చూపితే ఆకాశా వాసి మనపై దయ చూపుతాడు అన్నారు. వరద బాధితలు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు.

**లాప్ టాప్ , ప్రింటర్ అందజేత**

ఖమ్మం పట్టణంలోని సారది నగర్ ప్రాంతానికి చెందిన ఇష్రత్ పర్వీన్ ప్రిలిమ్స్ పాసై మెయిన్స్ ప్రిపేర్ అవుతున్న తరుణంలో గత పది రోజుల క్రితం వచ్చిన వరదలకు తమ యొక్క పుస్తకాలు లాప్ టాప్, ప్రింటర్ అన్ని నీటిపాలయ్యాయి. ఈ విషయం తెలిసిన జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఇష్రత్ పర్వీన్ కు లాప్ టాప్ ప్రింటర్ జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇష్రత్ పర్వీన్ మాట్లాడుతూ నా చదువు యొక్క సామాగ్రి సర్వం నీటిపాలై ధైర్యం కోల్పోయి దిగులుగా ఉన్న సమయంలో నా దగ్గరికి దేవుడు జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులను పంపించి సరైన సమయంలో సహాయం అందించారు. నేను కూడా ప్రయోజకు రాలై పేదలకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఈ కార్యాక్రమమలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, షేక్ రఫీ సభ్యుల అబ్దుస్ సుబూర్, అక్బర్ మూసా, యసుఫ్ షరీఫ్, నిజాముద్దీన్, గౌస్, ఫయాజ్, అబ్దుల్ రజాక్ , ఇలియాస్, ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మహిళా శాఖ ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ తదితరులు పాల్గొన్నారు

# వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

### - కేంద్రం నుంచి నిధులొచ్చేలా కృషి చేస్తా
### - కలెక్టర్ తో భేటీలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
### - హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరపున విరాళ చెక్కు అందజేత
### - కొత్త రైల్వే లైన్ల మ్యాప్ పరిశీలన.. పలు అంశాలపై సూచనలు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల పాలేరు, ఆకేరు, మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతపూర్) వైస్ చైర్మన్ కూడా అయిన ఎంపీ.. ఆ ప్రఖ్యాత పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది వేతన విరాళ చెక్కును కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ..వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ భూములకు కూడా నష్టం వాటిల్లిందని.. దీనిపై గణా%శీ%కాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తాను కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు

**కేంద్రీయ విద్యాలయం, పాఠశాలల గురించి ఆరా..**

తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రీయ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థి తి పై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. ఇటీవల వరదల ప్రభావం ఏమైనా పడిందా..? అంటూ వివరాలు తెలుసుకున్నారు. ఈ విద్యాలయాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిద్దామన్నారు. అలాగే..కొత్త రైల్వే లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అధికారుల నిర్లక్ష్యం



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు :** హసన్ పర్తి మండల తహశీల్దారు కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని మండలంలోన 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితంఅనగా 16/7/24 సమాచార హక్కు కోసం ఎమ్మార్వోకు నాకు కావలసినటువంటి సమాచారాన్ని కోరగా అట్టి దరఖాస్తును ఇన్వార్డులో ఇవ్వమన్నారు. అక్కడున్నటువంటి సిబ్బంది స్టాంపు వేసి రిసీవ్డ్ ఇచ్చారు. 11/9/24 నేటికీ 55 రోజులు కావస్తుందని దరఖాస్తుపై సమాచారం ఇవ్వండి అని సంబంధిత అధికారి దగ్గరికి వెళ్ళగా కంప్యూటర్, రికార్డులు చూసి అసలు దరఖాస్తు ఇన్ వార్డు పుస్తకంలో మీ పేరు పైన ఎలాంటి నమోదుకాలేదని చెప్పగా తదుపరి ఎమ్మార్వో చల్ల ప్రసాద్ ను విచారణ కోరగా ఎమ్మార్వో జిరాక్స్ పేపర్ ఇవ్వండి సంబంధించిన నెంబర్ వేసి ఇస్తాము అన్నారు. అవగాహణ ఉన్నటువంటి మాలాంటి వారికి ఇలా జరిగినప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. సమాచార హక్కు చట్టం పై సంబందిత అధికారులు నిర్లక్ష్యంపై స్పందించాలని కోరారు.

# ఎంపీజే ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల మున్నేరు వరద తాకిడికి ఖమ్మం లోని పలు డివిజన్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అందులో పలు పేద కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రులయ్యారు. జిల్లా ఎంపీజే అధ్యక్షులు ఎస్.కె ఖాసిం తన బృందంతో వరద బాధిత ప్రాంతాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు ప్రకటించిన సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇస్లాంపేట రామన్నపేట వరద బాధిత ప్రాంతాలను సందర్శించి, అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పి, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కోశాధికారి మొహమ్మద్ హకీం, కార్యదర్శి బొగ్గవరపు సతీష్, సభ్యులు అజీజ్, హుసేన్ మియా, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# రైట్ ఛాయిస్ కిరణ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్నేరు పరివాహక ప్రాంత వరద బాధితులకు నిత్యావసరాలు, గృహ సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. వరద ముంపుకు తీవ్రంగా గురైన రాకాసి తండా, జల్లేపల్లి, కరుణగిరి ప్రాంతాల్లో కిరణ్ పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. సుమారు 500 పైగా కుటుంబాలకు కావాల్సిన దుప్పట్లు, వంట గిన్నెలు, చాపలు, ఆహారపోట్లలు , మంచినీటి పాకెట్లను బాధితులకు అందించారు. పొంగులేటి శ్రీనన్న పిలుపుతో జిల్లా వ్యాప్తంగా తమ రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో బాధితులకు కావాల్సిన సహాయక చర్యలతో పాటు ఆహార పానీయాలను పంపిణీ చేస్తున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, లక్ష్మి, శ్రావణ్, అరవింద్, రాజు, రియాజ్ పాల్గొన్నారు

# ఆపద కళాకారులకు చేయూత

## - 25 వేల ఆర్థిక సాయం,5 వేల నిత్యావసర సరుకులు
## - మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ కళాకారులకు చేయూత. కళాకారులుగా సుపరిచితులై, ఎన్టీఆర్ అభిమానిగా, కళాకారుడిగా మరణించిన ధరావత్ నరేష్, యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత, కళాకారుడు రేలా నాగరాజు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గ్రానైట్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్, వారి కుటుంబ సభ్యులకు ఆర్గాన్ యాడ్స్ అధినేత దండా లక్ష్మణరావు సహకారంతో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన భార్య శైలజతో కలసి 25వేల రూపాయలు, 5 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ... కళాకారులుగా కలసి పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి నీరు సేవించాను. నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్ట నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, ఇతర దేశాలలో మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని 'సతీష్ దబ్బా' ద్వారా సహాయం అందించేందుకు వచ్చానన్నారు. మున్నేరు వరద బీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నేరు ఖమ్మం మీద పగ పట్టిందా అని చమత్కరించారు.

**మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో నిత్యావసర సరుకుల పంపిణీ**

మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలోని 33మంది మానసిక వికలాంగులకు 5 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను మిమిక్రీ రమేష్, ఆయన భార్య శైలజ, దండా లక్ష్మణ్ రావు లు కలసి పంపిణీ చేశారు.

# నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కొత్తగూడెం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఉదయం 10:30గంటలకు దంతెలబోరు చేరుకుంటారు. ఆ తర్వాత జగన్నాదపురం లో పర్యటించి.. పాల్వంచలో వినాయక మండపాల్లో, పెనగడప లో మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం చేస్తారు. రాంపురం తో పాటు పలు చోట్ల కాంగ్రెస్ నాయకుల ఇళ్లకు వెళ్లి కలుస్తారు. పరామర్శలు నిర్వహిస్తారు.

# బొల్లికొండ రమణమ్మకు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ

## - డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులకు పరామర్శ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రముఖ వైద్యులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాతృమూర్తి బొల్లికొండ రమణమ్మ మృతిచెందగా.. ఆమె మృతదేహం వద్ద ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. బుధవారం నగరంలోని శ్రీదేవి నర్సింగ్ హొంకు వెళ్లి.. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస రావు, డాక్టర్ శ్రీదేవి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమణమ్మ మరణం బాధాకరమని..ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, డాక్టర్ వై. రవీంద్రనాధ్, రవిమారుత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బిఐ90 క్విజ్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ లో విద్యార్థులకు అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు %ష్ట్రజూం://ఒఒఒ.తీఎఱ90నబఱఓ.ఱఅ% వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్ల వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, క్విజ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందన్నారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు.

# వరద బాధితులకు బాసటగా నిలిచేలా నష్టం గణనతో పూర్తి స్థాయి పరిహారం

**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :** బాధితులకు బాసటగా నిలిచేలా నష్టం గణనను పూర్తి చేసి వరద పీడితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా కేంద్ర బృందానికి విన్నవించారు. రాష్ట్రంలో వరద పరిస్థితిని అక్కడికక్కడే అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర నిపుణుల బృందం బుధవారం ఉదయం రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థను సందర్శించింది. కేంద్ర హెూమ్ శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణ్యం, మహారాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎఎల్ వఘ్ మర్, ఉపరితల రవాణా శాఖ చీఫ్ ఇంజనీర్ రాకేష్ కుమార్, ఆర్థిక శాఖ కన్సల్ టెంట్ ఆర్ బి కౌల్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్వీఎస్పి శర్మ ఈ బృందంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా వరద పరిస్దితి, నష్టం వివరాలకు సంబంధించిన సమగ్ర నివేదికను ఈ బృందానికి అందించారు. తొలిదశ ప్రాథమిక అంచనాలను అనుసరించి రూ.6,882 కోట్లు నష్టం వాటిల్లిందని ఇది మరింత పెరిగే అవకాశం ఉందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పునరావాసం కోసం రూ.750 కోట్లు వ్యయం అవుతాయన్న అంచనాలు ఉన్నాయని, గరిష్టంగా రహదారులు భవనాల శాఖకు రూ.2165 కోట్లు నష్టం వాటిల్లిందని, తురువాతి స్దానంలో రూ.1569 కోట్లతో నీటిపారుదల శాఖ, రూ.1160 కోట్లతో పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ ఉన్నాయన్నారు. పశు సంవర్ధక శాఖకు రూ.12కోట్లు, మత్స్య పరిశ్రమకు రూ.158 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, ఉద్యానవనశాఖకు రూ.40 కోట్లు, ఇంధన రంగానికి రూ.481 కోట్లు, గ్రామీణ నీటి పారుదల విభాగానికి రూ.76 కోట్లు, పంచాయితీ రాజ్ రహదారులకు రూ.168 కోట్లు, అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లినట్లు సిసోడియా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు నేతృత్వంలో వరద సహాయ చర్యలను వేగంగా అమలు చేసామని సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రితో సహా, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును వివరించారు. వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికి పైగా ఆహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సాయం అందించామన్నారు. వేలాది మంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మత్తులు చేయిస్తున్నామని సిసోడియా కేంద్రబృందానికి వివరించారు. సమావేశంలో విద్యుత్త శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, రహదారుల భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే, పశుగణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్, విపత్తుల నిర్వ:హణ ప్రాధికార సంస్థలో ప్రత్యేక విధులలో ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమీషనర్ శేషగరిబాబు, వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీరావు, విపత్తుల నిర్వ:హణ ప్రాధికార సంస్థ నిర్వహణా సంచాలకులు రోణంకి కూర్మనాథ్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తదితరులు అయా విభాగాల నష్టాలను గురించి వివరించారు. కృష్ణా జిల్లాలో జరిగిన వరద నష్టంకు సంబంధించిన ఛాయా చిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం పరిశీలించింది.

# ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన







**ఎన్టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.. దీన్ని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. ఈ నెల 9వ తేదీన విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సృజన బుధవారం సందర్శించారు. క్లెయిమ్‌ల స్వీకరణ, సెటిల్‌మెంట్‌కు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# నామ కు దక్షిణ మధ్య రైల్వే అభినందనలు




### - జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా నామ విశేషమైన కృషి

### - రైల్వే సమస్యల పరిష్కారం కొరకు నామ సేవలు అనిర్వచనీయం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** 17వ లోక్ సభ సమయంలో జెడ్ఆర్ యుసిసి సభ్యునిగా, నాడు ఖమ్మం లోక్ సభ సభ్యునిగా నామ నాగేశ్వర రావు రైల్వే సమస్యలు పరిష్కారం కొరకు చేసిన విశేషమైన కృషిని కొనియాడుతూ దక్షిణ మధ్య రైల్వే, జనరల్ మేనేజర్ కార్యాలయం, సికింద్రాబాద్ నుండి సంబంధిత శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్, జెడ్ఆర్ యుసిసి ఎక్స్-అఫీషియో సెక్రటరీ నుండి రాసిన లేఖ బుధవారం ఖమ్మం, మాజీ ఎంపీ నామ కార్యాలయానికి అందింది. రైల్వే బోర్డు సూచనల ప్రకారం, ప్రస్తుత జెడ్ఆర్ యుసిసి పదవీ కాలం 30.09.2024 నుండి రద్దు చేయబడిందని తెలియజేయటంతో పాటు దక్షిణ మధ్య రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (జెడ్ ఆర్ యు సి సి) సభ్యునిగా నామ ఇచ్చిన అమూల్యమైన సహకారం, మద్దతుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. నామ అనుభవాలు మరియు సూచనల వల్ల దక్షిణ మధ్య రైల్వే సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. నామ అంకితభావానికి, సహకారానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మళ్లీ కలుసుకునే అవకాశం ఆశిస్తున్నాము అని నామ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

**జెడ్ ఆర్ యు సి సి సభ్యునిగా నామ సేవలు అనిర్వచనీయం**

రాష్ట్ర విభజన హామీలలో భాగంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కొరకు పార్లమెంట్ లోన బయట మాట్లాడటంతో పాటు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో కూడా నామ పట్టుబట్టారు. తాను వందకు పైగా లేఖలు రాయడం తో పాటుగా ఎంతో శ్రమించి సాధించిన భద్రాచలం - కొవ్వూ రు రైల్వే లైన్ కు సంబంధించి కొత్తగూడెం నుండి సత్తుపల్లి పూర్తి అయ్యింది, అలాగే సత్తుపల్లి నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ కు నిధులు మంజూరు చేసి పూర్తి చేయలని, భద్రాద్రి కొత్తగూడెం పాండురంగాపురం నుండి సారపాక రైల్వే లైన్ తో పాటు రాష్ట్రం లో పలు పెండింగ్ రైల్వే లైన్ల సాధన కొరకు నామ పోరాడినారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లో ప్రధానంగా రైల్వే స్టేషన్‌ల ఆధునీకరణ, అప్‌గ్రేడేషన్ కు అభివృద్ధిలో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్లలో సీసీ టీవీలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, నూతన ప్లాట్‌ఫారమ్‌లు ఏర్పాటు, రక్షిత మంచి నీటి వాటర్ ప్లాంట్లు, మంచి వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, ఫుడ్ వెండింగ్ స్టాల్స్, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు రైల్వే స్టేషన్లలో కల్పించాలన్నారు. డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయించి రైల్వే లైన్ మార్పు విషయంలో నామ పట్టుబట్టి ప్రజల అభిమతమే తన అభిమతమని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ నాడు పట్టుబట్టారు. అప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్దంగా లేరని రైతుల పక్షాన నామ గళం వినిపించారు. దేశ వ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను సత్వరమే పునరుద్ధరించి, తగిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సాక్షిగా కోరారు. నాడు రైల్వే సమస్యల పైన నాడు పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు, రైల్వే మంత్రులను, రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్.యు.బి, అండర్ పాస్ ల నిర్మాణం జరిగింది. అందులో భాగంగానే ముత్యాలగూడెం, దెందుకూరు, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర-మోటమర్రి, మధిర-తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల మంజూరు అయినవి. జిల్లాలో అమృత్ భారత్ పథకం ఒకొక్క రైల్వే స్టేషన్ కు రూ. 25.5 కోట్లు చొప్పున ఖమ్మం, మధిర, కొత్తగూడెం మూడు రైల్వే స్టేషన్స్ అభివృద్ధికి రూ. 76.5 కోట్లు మంజూరుకు కృషి చేశారు. ఎర్రుపాలెం , మోటమర్రి, బోనకల్, చింతకాని, కారేపల్లి, చీమలపాడు, గాంధీనగర్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసి, కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవచూపారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లోని రైల్వే స్టేషన్ల నందు పలు రైళ్ల హాల్టింగ్ కోసం కృషి చేసినారు. బొగ్గు రవాణాకే పరితమైన సత్తుపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునిక సౌకర్యాలతో బహుళార్థ సాధకంగా తీర్చిదిద్దటంతో పాటు ప్రజల రవాణా అవసరాలు దృష్టిలో ఉంచుకొని సింగరేణి రైల్వే లైన్ కు సంబంధించి చంద్రుగొండ, సత్తుపల్లి కొత్త రైల్వే స్టేషన్ల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని పలు మార్లు ప్రస్తావించటం తో పాటు అనేక రైల్వే సమస్యల పైన నాడు జెడ్ఆర్ యుసిసి సమావేశాల్లో నామ తన గళం వినిపించారు.

# తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద మండల స్థాయిలో అందే సేవల బోర్డును తయారుచేసి ప్రదర్శించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు :** తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద మండల స్థాయిలో అందే సేవల బోర్డును తయారుచేసి ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ సంబంధించి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దారులు, ఎంపీ డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల సర్వేయర్లు, సిఎస్డిటిలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ పై త్వరలో ముఖ్యమంత్రి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యలను జిల్లాలోని అధికారులందరూ పరిష్కరించే దిశగా వెళుతున్నారని, దీనిని మరింత త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే రీ ఓపెన్ చేసినవి ప్రోగ్రెస్ లో 18 ఉన్నవని, 15 జూన్ మాసం నుండి 106 ఉన్నవని, దీనిని స్వయంగా ఓపెన్ చేసి చూడడం జరిగిందని, ఒక అర్జీ దారునికి మాట్లాడడం కూడా జరిగిందన్నారు. ఆ రైతును ఎందుకు రీ ఓపెన్ అయిందని అడగగా, ఆ రైతు తెలపడం ఏమంటే ఎవ్వరు పొలం దగ్గర వచ్చి ఎంక్వైరీ చేయకుండానే పరిష్కరించడం జరిగిందని అందులో తెలిపి ఉన్నారని, అందువల్ల రీ ఓపెన్ చేసామని సదరు అర్జీదారుడు తెలిపారని తెలిపారు. ఇది నిజమని కొంతమంది అధికారులు రెండు రోజుల్లో ముందు ఓపెన్ చేసి ఏదో ఒక విధమైన సమాధానం రాసి సమస్య పరిష్కారమైనట్లు తెలుపుతు న్నారని, అలాకాకుండా ఇప్పటినుండి అర్జీ వచ్చిన రోజునే ఓపెన్ చేసి దానిని క్షుణ్ణంగా పరిశీలించి అర్థం చేసుకుని పరిష్కరించేందుకు గడువు ఉంటుందని, సమస్యను సంపూర్ణంగా పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టమ్ లో అర్జీదారుని సమస్య పరిష్కారమైన తర్వాత దానికి సంబంధించిన మెసేజ్ అర్జీదారునికి వెళ్తుందని అంతేకాకుండా సమస్య పరిష్కరించిన తర్వాత వారికి ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా కానీ, ఎండార్స్మెంట్ పంపాలని తెలియజేశారు. వారికి తెలియజేసిన ఎండార్స్మెంట్ ను కార్యాలయంలో సంబంధిత ఫైల్ నందు భద్రపరచాలని తెలిపారు. జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 1346 అర్జీలు వచ్చాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. దీనిలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అర్జీలు ఉంటే ఏ విధంగా పరిష్కరించాలో తెలియజేయాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి 294 అర్జీలు వచ్చాయని, దీనికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్ వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ను సంబంధించి 268 ఉన్నాయని, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఏడి సర్వే వారిని ఆదేశించారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి 260 వచ్చాయని, దీనికి సంబంధించి డిపిఓ, జిల్లా పరిషత్ సీఈఓ కు త్వరగా పూర్తి చేయువిధంగా చూడాలన్నారు. పోలీస్ 232, సివిల్ సప్లై 156, సోషల్ వెల్ఫేర్ 103, ఏపీ ఎస్పీడీసీఎల్ 90, సమగ్ర శిక్ష అభియాన్ 87, తెల్ల రేషన్ కార్డుల కొరకు 130, పంచాయతీ సెక్రటరీలు, 86, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీలపై 75 ఫిర్యాదులు వచ్చాయని దీనిపై డిపిఓ, డిడి సోషల్ వెల్ఫేర్, డిస్టిక్ బిసి వెల్ఫేర్, డీఈవో క్షేత్రస్థాయిలో పర్యటించి వీరిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. సమస్య పరిష్కరించేటప్పుడు క్వాలిటీ ఇండార్స్మెంట్ నమోదు చేయాలని, సమస్య చూశాము పరిష్కరించాము అని నాలుగు పదాలు కాకుండా అర్జిదారునికి అర్థమయ్యే విధంగా కనీసం 15 పదాలతో నిండిన ఎండార్స్మెంట్ ఉండాలన్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను 24 గంటల లోపల ఓపెన్ చేసి మీకు సంబంధించినవి కాకుండా ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే పంపే విధంగా పుష్ చేయాలన్నారు. ప్రతి ఒక్క కార్యాలయంలో పీజీఆర్ఎస్ నోడల్ ఆఫీసులను నియమించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారులు మరియు జిల్లా అధికారులు పెండింగ్ కేసులు గురించి వాట్సాప్ గ్రూప్ లో వెంటనే స్పందించాలన్నారు. ప్రతి ఒక్కరూ వాట్స్అప్ గ్రూపులో యాక్టివ్ గా ఉండాలన్నారు. మండల్ స్థాయిలో జరిగే కుల ధ్రువీకరణ పత్రము, అడంగల్, 1బి, తెల్ల రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇలాంటి సమస్యలను జిల్లా స్థాయిలో అర్జీలు వస్తున్నందున మండల స్థాయిలో ఇవ్వవలసిన సేవలు అని ఒక బోర్డును తయారుచేసి తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ముందు సోమవారం ప్రదర్శించాలని, తద్వారా ప్రజలకు మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలని ప్రజలకు తెలియజేయాలని, ఇది తెలుగులో ఉండాలని, తద్వారా ప్రజలు జిల్లా కేంద్రాలకు రాకుండా మండల స్థాయిలో పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

# కృష్ణాజిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందం

**పామర్రు,తెలంగాణ ముచ్చట్లు :** కృష్ణాజిల్లాలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందం బుధవారం కృష్ణాజిల్లాలో పామర్రు నియోజకవర్గంలో తోట్ల వల్లూరు మండలంలో రొయ్యూరులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద నష్టం పరిశీలించింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నియోజకవర్గంలో వరద నష్టం కేంద్ర బృందానికి వివరించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కేంద్ర బృందాన్ని కలిసి వరద నష్టం వివరించి, సంబంధిత ఛాయాచిత్రాలు కేంద్ర బృందానికి చూపి రైతు లను ఆదుకోవాలని కోరారు.

**కేంద్ర బృందంలో**

1)అనిల్ సుబ్రమణియం, సంయుక్త కార్యదర్శి, కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నాయకత్వంలో 2)రాకేష్ కుమార్, చీఫ్ ఇంజనీర్, కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ. 3)డాక్టర్. ఎస్ వి ఎస్ పి శర్మ, సైంటిస్ట్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్, హైదరాబాద్ సభ్యులుగా ఉన్నారు.

# కష్టమొచ్చిన ప్రతిఒక్కరి నష్టాన్నీ గణిస్తాం

### - ఎవరైనా మిగిలి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
### - ఈనెల 12న సచివాలయంలో సంప్రదిస్తే
### - ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి వారి నష్టాన్నీ నమోదుచేస్తాం
### - ప్రజలను బాధనుంచి గట్టెక్కించేందుకు అన్ని విధాలా సహాయసహకారాలు
### - జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్‌టీఆర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** విజయవాడ, పరిసర వరద ప్రభావిత ప్రాంతాల్లో గృహాలకు, వ్యాపార వాణిజ్య ఆస్తులకు జరిగిన నష్టాన్ని యాప్‌లో నమోదుచేసే ప్రక్రియ అర్బన్ ఏరియాలో దాదాపు పూర్తికావొచ్చిందని, గ్రామీణ ప్రాంతంలోనూ శరవేగంగా జరుగుతోందని.. అయితే ఇంకా ఎవరైనా మిగిలిఉంటే వారు ఈ నెల 12న తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదిస్తే ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి, నష్ట నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. కలెక్టర్ సృజన బుధవారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ వరద ప్రభావంపడిన 32 వార్డులు, అయిదు గ్రామాల్లో రక్షణ, ఉపశమన చర్యలు విజయవంతంగా చేయడం జరిగిందని.. ఇప్పుడు పునరావాస చర్యలను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన నష్ట నమోదు ప్రక్రియ ప్రారంభించామని, బాధితులను ముంపు నష్టాల నుంచి బయటపడేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2,32,000 కుటుంబాలకు సంబంధించిన నష్ట గణాంకాలను నమోదు చేయడం జరుగుతోందని.. ఒకవేళ ఇల్లు విడిచి బయటికి వెళ్లినా, ఎన్యూమరేషన్ బృందం ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ నెల 12వ తేదీన తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. నష్ట గణనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్లలో సబ్ కలెక్టర్ కార్యాలయం (0866 2574454), విజయవాడ మున్సిపల్ కార్యాలయం (8181960909) సంప్రదించి ఎన్యూమరేషన్‌ను పూర్తిచేయించుకోవచ్చని వివరించారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాల్లోనూ ఎన్యూమరేషన్‌కు బుధవారం మధ్యాహ్నం యాప్ అందుబాటులోకి వచ్చిందని.. ఈ ప్రాంతాల్లోనూ నష్టగణనను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిచేస్తామని కలెక్టర్ సృజన తెలిపారు.

**అన్ని విధాలా అండగా నిలిచేందుకు కృషి:**

రిలీఫ్ అంటే కేవలం ఆహారం, ఆర్థిక సహకారమే కాకుండా బాధితులకు ఎన్ని విధాలా సహాయం అందించాలో అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులకు చేసే సహాయం రియాక్టివ్‌గా కాకుండా ప్రో యాక్టివ్‌గా (క్రియాశీలంగా) ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి నిర్దేశించారని.. ఈ క్రమంలోనే బాధితుల వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రికల్ రిపేర్లు వంటివి చాలా తక్కువ ధరలో చేయించడం జరుగుతోందని.. అవసరమైతే ప్రభుత్వమే రాయితీతో ఇవన్నీ చేయించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అందరూ సమష్టిగా విజయవాడను పూర్వ స్థితికి తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు.



# వినాయక ఉత్సవాలుభక్తి ఎక్కడ?

ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : వినాయక ఉత్సవాల్లో కొంతమంది యువకులు భక్తితో కాకుండా ఎంజాయ్ చేసేందుకు మండపాలు పెడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి భజన పాటలు వినిపించాల్సిన మండపాల్లో ఐటమ్ సాంగ్స్ వినబడుతున్నాయి మరికొందరైతే యువతులతో అసభ్యకర డాన్సులు చేయిస్తున్నారు మద్యం తాగి నిమజ్జన ఉత్సవాల్లో స్టెప్పులు వేస్తున్నారు కొన్ని చోట్ల రాజకీయ నాయకులు హీరోలు క్రికెటర్ల రూపాయల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు దీనిపై మీ కామెంట్

# పంట నమోదు - ఈ.కే.వై.సి



ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ,మండల వ్యవసాయాధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి బుధవారం నల్లకాల్వ మరియు కరివేన గ్రామంలో జరిగే ఈ పంట నవెూదు మరియు ఈ కే వై సీ కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని ప్రతి రైతు పొలంలో వేసిన పంటను ఈ పంట నమోదు చేయాలని 100% ఈ కే వై సీ పూర్తి చెయ్యాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు.అలాగే పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా అందే పథకాలు అయినటువంటి పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్,మద్దతు ధరకే పంట కొనుగోలు మరియు ఇతర పథకాలు పొందడానికి అర్హులు అని తెలియచేశారు.అదే విధంగా ప్రతి రైతు ఈ కే వై సీ 3 రోజుల్లోపు పూర్తి చేయించుకోవాలని తెలియచేశారు.

# విజయవాడ వరద బాధితులకు వెల్లువలా విరాళాలు



ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు : శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛంధంగా ముందుకొస్తున్నారు. బుధవారం వేల్పనూరు లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని కలిసి సిఎం రిలీఫ్ ఫండ్ కు ఆత్మకూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రూ.3,01,116/- లు, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి రూ.1 లక్ష, ఎం.ఎం గార్డెన్ యజమాని మోమిన్ మున్నా రూ.25వేలు, అలాగే వెలుగోడు చెంచు కాలని, ఎ.కోడూరు, గుంతకందాల, సంతజుటూరు గ్రామాలకు చెందిన ప్రజలు తమతమ విరాళాలను అందజేశారు.

# క్రీడాకారుల కళకళ ఉట్టిపడుతుంది

## - డా.శంకర్ శర్మ - ఘనంగా ప్రారంభమైన హ్యాండ్ బాల్ అంతర్ పాఠశాలల పోటీలు



కర్నూలు,తెలంగాణ ముచ్చట్లు : : క్రీడా మైదానాలు క్రీడాకారులతో కలకలలాడుతుందని గ్యాస్ట్రో కంట్రోలజీ వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ శర్మ వ్యాఖ్యానించారు. బుధవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల హ్యాండ్ బాల్ బాలికల పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణతో లక్ష్య సాధన కోసం కృషి చేయాలని క్రీడాకారులకు ఆయన పిలుపునిచ్చారు. తద్వారా విద్య ఉద్యోగాల లో స్పోర్ట్స్ కోట కోసం యత్నించాలని ఆయన కోరారు. సెల్ఫోన్లకు దూరంగా ఉండి శారీరక ఆశ్రమతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్పోర్ట్స్ ప్రమోటర్ జి .శ్రీధర్ రెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. శ్రీనివాసులు, హాకీ అసోసియేషన్ దాసరి సుధీర్, ప్రవేట్ పీఠిల సంఘం ప్రతినిధి చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యాయామ విద్యలో ఉత్తమ ఫలితాలు అందజేస్తున్న ఆదర్శ విద్యా మందిర్ పిఈటి మహబూబ్ సుభాని నీ ముఖ్య అతిథులు శంకర్ శర్మ సత్కరించారు. పోటీల్లో బాలబాలికలు కలిపి 34 జట్లు పోటీ పడుతున్నాయి. పాల్గొంటున్న క్రీడాకారులను డాక్టర్ శంకర్ శర్మ కరచాలం తో పరిచయం చేసుకొని క్రీడాకారులను అభినందించారు.

# ప్రజల ప్రాణాలు తీస్తున్న అక్రమ ఇటుక బట్టీ లపై చర్యలు తీసుకోవాలి- సిపిఐ



ఎమ్మిగనూరు, తెలంగాణ ముచ్చట్లు : సంపాదనే ధ్యేయంగా భావిస్తూ పట్టణా గ్రామీణ సమీపాన భారీ ఎత్తున ఎటువంటి లైసెన్సులు లేకుండా రోడ్డు పక్కనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకున్నారు దీనివల్ల గ్రామాల పక్కన ఉన్న పంట పొలాలు గ్రామాలు పూర్తిగా నాశనమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపనగౌడ్ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిన్నన్న సహాయ కార్యదర్శి రాజీవ్ లు సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది బడా బాబులు సంపద ధ్యేయంగా ప్రజలను ప్రాణాలు దృష్టిలో పెట్టుకోకుండా పంట పొలాలను దృష్టిలో పెట్టుకోకుండా స్వార్థపు బుద్ధితో కలుగొట్ల కే తిమ్మాపురం గ్రామాల మధ్యలో కొండమ్మ చెరువు దగ్గర భారీ విస్తీర్ణంలో ఇటుక బట్టి ఏర్పాటు చేశారు దీని ద్వారా ఇప్పుడే అకాల వర్షాల వల్ల నకిలీ విత్తనాల వల్ల పూర్తిగా పంట నష్టపోయి అర కొరకు పంటను అమ్ముకోవాలా లేదా ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచనలో రైతులు ఉంటే ఆ పంటలు కూడా పూర్తిగా బూడిద మాయమయ్యే ఇటుకుబట్టిను అక్కడ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని గ్రామాలు కూడా బూడిద గా మారి అక్కడ జనాల ఆరోగ్యాలు కూడా పూర్తిగా దెబ్బతిని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంటున్న కూడా అధికారులు కళ్ళు మూసుకొని కూర్చికే పరిమితం కావడం సరికాదని ఇప్పటికైనా ఇటువంటి వ్యాపారాలు గ్రామాలకు పట్టణాలకు చాలా దూరాన ఏర్పాటు చేసుకునే రకంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే సిపిఐ పార్టీగా భారీ ఆందోళనలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రవి ఉరుకుందు చిన్న తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమి స్ఫూర్తితో గోతులను పూడ్చిన దాత ఏడుకొండలు అభినందనీయుడు

## - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక పెద్దఎరుకపాడులోని వార్పు వెళ్ళే రోడ్డు గుంతలు పడిన పట్టించుకోని గత పాలకుల నిర్లక్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, జన్మభూమి స్ఫూర్తితో కాగితాల ఏడు కొండలు రూ. 1లక్ష రూపాయిల ఖర్చుతో గుంతలు పూడ్చడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పెద్దఎరికివాడలో వార్డు టిడిపి ఇన్చార్జిలు దారపురెడ్డి మణేశ్వరరావు, దారపురెడ్డి శేషుల నేతృత్వంలో దాత కాగితాల ఏడుకొండల వితరణతో పుంపుల చేరువుకు, వార్పు వైపు వెళ్ళే రాహదారి గోతులును పూడుస్తున రోడ్డును మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ లు పరిశీలించి ఏడుకొండలను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలపు మేరకు జన్మభూమికి తన వంతు సహాయంగా తాత్కాలికంగా మర్మత్తులకు రూ.1లక్ష రూపాయిల ఖర్చుతో గుంతలు పూడిపించిన ఏడుకొండలను అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి రామరాజు, పాల్గొన్నారు.



# లంభోదర... చల్లగా దీవించు..

మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు : కాచాపురం,( తుంగభద్ర) గణనాథులను దర్శించుకున్న వైఎస్సార్సీపీ నాయకులు శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి గారు,యువనేత శ్రీ బి ఉమేష్ రెడ్డి వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని ఐదవ రోజు బుధవారం మంత్రాలయం మండలం కాచాపురం బీమా యౌత్ అధ్వర్యంలో అలాగే ఆర్పీపీ ఫ్యాక్టరీ యందు వెలసిన గణనాథులను వైఎస్సార్సీపీ నాయకులు శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి, యువనేత బి ఉమేష్ రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా వినాయకునికి మురళీ రెడ్డి,ఉమేష్ రెడ్డి గార్లు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా లంభోదర చల్లగా దీవించు అంటూ మొక్కలు తీర్చుకున్నారు.వినాయక మండలి సభ్యులు మురళీ రెడ్డి, ఉమేష్ రెడ్డి గార్లకు శాలువా కప్పి,పూలమాలలతో సన్మానించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం అతిథులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.

# రేంజి ఆఫీసర్లతో సమావేశం



డి డి నరసింహారావు,తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా.గిద్దలూరు పట్టణం లోని అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వైవి నరసింహారావు ఆధ్వర్యంలో గిద్దలూరు గుండ్లకమ్మ, తురిమెళ్ళ , బేస్తవారిపేట రేంజి ఆఫీసర్లతో ప్రొటెక్షన్ సమావేశం నిర్వహించారు.

# అటవీ అమరవీరులకు ఘన నివాళి



తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా మార్కాపురం: జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్, విగ్నేష్ అప్పావు అమరులైన అటవీ సిబ్బంది సేవలను కొనియాడుతూ వారి ఆశయాలు, నిబద్దత ను గౌరవిస్తూ వారికీ ఆత్మ శాంతి కలగాలి అని ఘనంగా నివాళులు అర్పించారు. అటవీ సిబ్బంది, రక్షణ కోసం వెపన్స్ ట్రైనింగ్ ఇచ్చి వారికీ వెపన్స్ అందించటం జరిగింది. రేంజ్ ఆఫీసర్స్ కి కూడా త్వరలో రివాల్వెర్స్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. అటవీ గ్రామాలలో వున్నా షెడ్యూల్డ్ తెగలతో సఖ్యత తో వుండి వారికీ అటవీ రక్షణ, వన్య ప్రాణి సంరక్షణ పట్ల అవగాహనా కార్యక్రమాలు నిరంతరం చేపట్టి వారిని అటవీ రక్షణలో భాగ్యస్వాములను చేయాలి అని తెలిపారు.మార్కాపురం డివిజన్ లోని అన్ని బేస్ క్యాంపులలో చెంచులను, పెట్టడం వారికీ పరోక్షంగా ఉపాధి కార్యక్రమాలు అనగా జ్యూట్ బ్యాగ్స్ తయారీ, తేనెటీగలు పెంపకం, మష్రూమ్ పెంపకం లాంటి అనేక కార్యక్రమాలను షెడ్యూల్డ్ ట్రైబ్స్ కీ ఇచ్చి వారికీ ఆర్థిక ఎదుగుదలకి ప్రోత్సహం ఇవ్వటం జరుగుతుంది. అని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ డిఎఫ్ఓ విశ్వేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీ అగ్రికల్చర్ ఐ.సి.ఏ.ఆర్. ఫలితాలలో ఆల్ ఇండియా 13 వ ర్యాంక కేటగిరిలో మూడవ ర్యాంకు సాధించిన ఇంతియాజ్

ఆత్మకూర్, తెలంగాణ ముచ్చట్లు : ఆత్మకూరు పట్టణానికి చెందిన మహబూబ్ బాషా సుల్తానా దంపతులకు చెందిన ఇంతియాజ్ పీజీ అగ్రికల్చర్ %×జూ=% సోమవారం విడుదల చేసిన ఫలితాలలో ఆల్ ఇండియా 13వ ర్యాంకు కేటగిరి విభాగంలో 3వ ర్యాంకు సాధించాడు తండ్రి లారీ డ్రైవర్ గా పని చేస్తున్నారు తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఈ ర్యాంక్ సాధించినట్లు ఇంతియాజ్ తెలిపారు. అలాగే మా చిన్నాయన ఇస్మాయిల్ కూడా ఎంతో సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273

# ఉపాధి హామీ పనులను గడువులోగా పూర్తి చేయండి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల,తెలంగాణ ముచ్చట్లు :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, 100 రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి రామచంద్రారెడ్డితో కలసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్ లో జూపాడుబంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, పాములపాడు తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయని మూడు రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్లాంటేషన్ కు సంబంధించి మిడుతూరు, ప్యాపిలి, డోన్, బేతంచర్లలో లక్ష్యాన్ని చేరుకోలేదని ఈ వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం పాండ్ల త్రవ్వకంలో కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ తదితర మండలాల్లో పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి ఎపీడీలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు.





## విజయవాడవరద బాధితుల సహాయార్థం

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణ పరిధిలోని స్థానికటిడిపి కార్యాలయం నందు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 21.000/- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి అందజేసిన ఆత్మకూర్ మాజీ సైనికుల సంఘం ప్రెసిడెంట్. పి.ప్రభాకర్ శెట్టి. ఎండి. రఫిక్. ఏ సలీం భాష. ఎన్.వి.కుమార్. ఈ.చిన్న పుల్లయ్య. ఆర్ రోషన్ వలి. వెంకటరమణ. మరియు మిత్ర బృందం.....మరియు ఆత్మకూరు పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దుంపల శ్రీనివాస్ రెడ్డి మరియు అతని బంధువులు 50వేల రూపాయల చెక్కును శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు.

## పేదలకు సహాయం చేయడం సంతోషంగా ఉంది పాలకుర్తి తిక్కారెడ్డి

### - కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు తో కలిసి వరద బాధితులకు కిట్లు పంపిణీ చేసిన మంత్రి టిజి.భరత్



**ఆదోని, తెలంగాణ ముచ్చట్లు :** అమరావతి ప్రాంతం లో కురిసిన భారీ వర్షాలకు,వరద బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డిమంత్రి వర్యులు టిజి భరత్ ,పత్తికోండ నియోజక వర్గం ఎమ్మెల్యే కెయి శ్యామ్ బాబు, కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోగ్గుల దస్తగిరి, ఆలూరు నియోజకవర్గం ఇన్ చార్జి వీరభద్ర గౌడ్, తుగ్గలి నాగేంద్ర తదితరులుతో కలిసి వరద బాధితులకు కర్నూలు పార్లమెంటు తరుపున నిత్యవసర సరుకులు కిట్లు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన జిల్లా కలెక్టర్





ప్రకాశం జిల్లా దోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా,సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేశారు. పెషేంట్స్ తో మాట్లాడి వైద్య సదుపాయాల గురించి అడిగి.తెలుసుకున్నారు.

## స్వర్ణాంధ్ర కాలేజీ విద్యాసంస్థ కోవ్వలి రామ్మోహన్ నాయుడుకు ఆహ్వానం




**నరసాపురం. తెలంగాణ ముచ్చట్లు :** నరసాపురంలోని స్వర్ణాంధ్ర కాలేజీలో ఈ నెల 14వ తేదీన జరగబోవు 24 ఈవెంట్ కు డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ రోబోటిక్ సీనియర్ విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు గారిని ఆహ్వానం అందించడం జరిగింది.

## పండ్ల వర్తకులు రూ. లక్ష విలువైన నిత్య అవసరాల పంపిణీ అభినందనీయం

### - టిడిపి నాయకుడు కె. తులసీ బాబు

**గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు :** ముంపు బాధితుల సహాయార్థం గుడివాడ పండ్ల వర్తక సంఘం రూ. లక్ష విలువగల నిత్యవసరవస్తువులు అందించడం అభినందనీయమని తెదేపా నేత కె. తులసి బాబు ప్రశంసించారు. పండ్ల వర్తకులతో కలిసి ఇలాంటి సహకారం అందిచిన మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్ అభినందనీయుడని అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ సెంటర్లోని పండ్లవర్తక సంఘం కార్యాలయం వద్ద నందివాడ బుడమేరు ముంపు బాధితులకు ఉపయోగపడే రూ1లక్ష రూపాయిల విలువ చేసే నిత్యావసర వస్తువులను టిడిపి నాయకుడు తులసీబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు నందివాడ మండలంలోని ముంపుకు గురైన గ్రామాలలో ఉన్న ప్రజలకు నిత్యావసరవస్తువులు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్య, పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు భేష్

### - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,తెలంగాణ ముచ్చట్లు :** వరద బాధితులను ఆదుకోవడా నికి ముందుకొస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత కొనియాడారు. బుధ వారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విజయవాడ రౌండ్ టేబుల్, అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థలు వరద బాధితులకు అందజేసే బట్టల కిట్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వరద బాధితులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒకవైపు చంద్రబాబు ప్రభుత్వం సాయమందిస్తుంటే... మరో వైపు స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తమవంతు సాయమందిస్తూ వరద బాధితులకు అండగా ఉంటున్నాయన్నారు.



## వశిష్ట వినాయకుడు ఉత్సవ కమిటీ వినాయకుడి మూడు కేజీలులడ్డు పాట 6800 కైవాసం చేసుకున్న మట్ల సూర్య

**నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు :** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినా యకుడి విగ్రహం వద్ద పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ధర లక్షలు పలికింది. వలందరు రేవులునిమజ్జనం సందర్భంగా బుధవారం వేలం పాటల్లో భక్తుడు మాట్ల సూర్య అధిక ధరలకు పాడారు. వినాయకుడి లడ్డూ రూ.6800 ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు క్రమంలో పోలిశెట్టి సాంబ కొప్పినీడి రాము కొణిదలశ్రీనివాస్ బ్రదర్స్ అండ్ సన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పత్తి అముదపంటలను పరిశీలించిన రాచర్ల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్



**తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా రాచర్ల మండలంలోని చోళ్ళవీడు , చినగానిపల్లె ఆకవీడు ఆరవీటి కోట జేపీ చెరువు గ్రామాలలో ఖరీఫ్ సీజన్ లో సాగు చేసినటువంటి పత్తి మరియు ఆముద పంటలను పరిశీలించడం జరిగింది, ఆముద పంటలో 45 నుంచి 50 రోజులకు ఆముదం మొక్క తలను ఒక మొగ్గను ఉంచి మిగిలిన కొమ్మలను విడతలు వారీగా తుంచడం వలన అనవసర కొమ్మల పెరుగుదలను ఆగి, కనుపుల మధ్య దూరం తగ్గి మొక్క ఎత్తు తగ్గుతుందని దాని వలన గెల పొడవు, గింజ లావుగా ఉండి తూకము ఎక్కువగా అవ్వడానికి అవకాశం ఉందని, అలాగే పంట కాలం కూడా దాదాపు 40 రోజుల వరకు తగ్గుతుందని తెలిపారు, ప్రస్తుతం ఆముదం పంటలో దాసరి పురుగును గమనించడం జరిగిందని దీని నివారణ గాను నోవల్యూరాన్ 1 %ఎశ్రీ% లేదా ఫ్లూబెండమైడ్ 0.2 %వీశ్రీ% లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను అని తెలిపారు, అలాగే పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, అనంతరం పంట నమోదు మరియు రైతు యొక్క అతంటికేషన్ గురించి గ్రామం లోని రైతులతో మాట్లాడడం జరిగింది, పంట నమోదు, మరియు రైతు యొక్క అతంటికేషన్ చివరి దశలో ఉంది కాబట్టి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం సిబ్బంది గ్రామాలలో ఉండి పంట నమోదు మరియు ఈ కె వై సి పర్యవేక్షంచడం జరుగుతుంది కాబట్టి మధ్యాహ్నం తరువాత మాత్రమే సిబ్బంది మండల వ్యవసాయ అధికారి కార్యాలయం రాచర్ల నందు అందుబాటులో ఉండడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

## పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు

**గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు :** ఈరోజు నీలామహల్ రోడ్ లో ఉన్న రజిక సాధికారత కమిటీ ఆఫీసు నందు అధ్యక్షులు కోడూరు ప్రభు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త సముద్రాల వంశీ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సముద్రాల వంశీకి యాక్సిడెంట్ జరగడం వల్ల హాస్పటల్లో ఉన్నారని, వంశీ కోలుకొని పార్టీ కార్యక్రమంలోని పాల్గొనాలని, అందుకు భగవంతుని యొక్క ఆశీస్సులు మెండుగా ఉండాలని ముఖ్య అతిథులు మజ్జాడ నాగరాజు, గోకర కొండ బలరాం ఆశిస్తున్నామని తెలియజేశారు.

# సినిమా న్యూస్




# చీరలో భాగ్యశ్రీ అందం.. రెండు కళ్ళు సరిపోవేమో..



భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్ లో తన అందంతో, గ్లామర్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమా మిస్టర్ బచ్చన్ లోనే అదిరిపోయే నటనతో అందరి మనసులను గెలుచుకుంది. ఆ మూవీ ఫెయిల్యూర్ అయినప్పటికీ, ఆమె అందం, గ్లామర్, డ్యాన్సింగ్ టాలెంట్ వల్ల ప్రేక్షకులు ఆమెపై చూపు నిలిపారు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలతో అభిమానులు బాగా పెరుగుతున్నారు. ఇటీవల భాగ్యశ్రీ బోర్సే పంచుకున్న కొన్ని ఫోటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. వైట్ సారీలో అందంగా కనిపించిన ఈ ఫోటోలో ఆమె అద్భుతమైన ఫాషన్ సెన్స్ ను ప్రదర్శించింది. భాగ్యశ్రీ ప్రస్తుతం టాలీవుడ్ లో మరో ఛాన్స్ కొట్టేసింది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటిస్తోంది.

# జాన్వీ కపూర్ మాట తప్పింది ప్రేమకా? పెళ్లికా?




జాన్వీకపూర్ ..శిఖర్ పహారియాతో పీకల్లోతూ ప్రేమలో మునిగి తేలుతోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు కొంత కాలంగా డేటింగ్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియా ఎప్పటికప్పుడు హైలైట్ చేస్తూనే ఉంది. ముంబై పబ్ ల్లో పార్టీల నుంచి ప్రయివేట్ ఈవెంట్ల వరకూ ఈ జోడీ దొరకని పబ్ అంటే లేదు. ఇటీవలే అంబానీ ఇంట పెళ్లి వేడుకలో జంట ఏ రేంజ్ లో ఎంజాయ్ చేసిందో తెలిసిందే. ఇక గుడులు..గోపురాలు అంటూ తిరిగే విషయం గురించైతే చెప్పాల్సిన పనిలేదు. భారత్ లో ప్రఖ్యాత దేవాలయాలన్నింటిని ఇప్పటికే చుట్టేసారు. కుదిరితే మరోసారి చుట్టేయాలని చూస్తున్నారు. కానీ సమయం దొరకడం లేదు. జాన్వీ నటిగా బిజీగా ఉండటంతో శిఖర్ పహారియాకి తగినంత సమయం కేటాయించకలేకపోతుంది. అందుకే అమ్మడు తెలివిగా అంబానీ ఇంట పెళ్లి వేడుకను స్పాట్ చేసుకుని మూడు రోజులు ఎంజాయ్ చేసింది. ఇదంతా అందరికీ తెలిసిన విషయమే. అయితే జాన్వీ ఓ విషయంలో మాత్రం మాట తప్పింది. అది పెళ్లకై? లేక ప్రేమకై! అన్నది తెలియదు గానీ రెండళ్ల క్రితం నెట్ ఫ్లిక్స్ షోలో రిలేషన్ షిప్స్ గురించి అడిగితే రెండేళ్ల వరకూ ఆవిషయం నా మైండ్ లోకి రానివ్వనని చెప్పింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాటి జోలికి వెళ్లేది లేదని తెలిపింది. కట్ చేస్తే ఈ గ్యాప్ లో నే శిఖర్ పహారియాతో దొరికింది. ఇద్దరు డేటింగ్ చేస్తున్నట్లు అధికారిక ప్రకటన లేదుకానీ అనధికారకంగా ఎన్నోసార్లు చిక్కారు. అయితే ఆరోజు జాన్వీ చెప్పింది పెళ్లి గురించా? ప్రేమ గురించా? అన్నది క్లారిటీ మిస్ అవుతుంది. తాను కేవలం పెళ్లి గురించి ఆలోచించలేదని...ప్రేమ గురించి కాదని తాజా సన్నివేశాన్ని బట్టి అభిమానులు అవగతం చేసుకుంటున్నారు. ఎలాగూ జీవితానికి ఓ తోడు కావాలి. కాని అది ఇప్పుడే కాదని అందుకు సమయం పడుతుందని..అలాగని ప్రేమకు దూరం కాదనే విషయాన్ని అలా రివీల్ చేసిందని అంటున్నారు.

# శ్రీలీల అందం హిందోళం



తనదైన అందం ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించింది శ్రీలీల. ఈ తెలుగమ్మాయి కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్ లో ఉంది. పెద్ద హీరోలతో సినిమాలు ఫ్లాపులైనా కానీ, శ్రీలీల ప్రతిభను గుర్తించి దర్శకనిర్మాతలు వరుసగా సినిమాల్లో అవకాశాలు కల్పిస్తున్నారు. ఇక సోషల్ మీడియాల్లోను ఈ బ్యూటీ ప్రత్యేకించి ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. వారి కోసం శ్రీలీల హాట్ ఫోటోషూట్ లను షేర్ చేస్తుంది. తాజాగా శ్రీలీల పర్పుల్ కలర్ డిజైనర్ డ్రెస్ లో ఫోజులిచ్చిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. శ్రీలీల కెరీర్ జర్నీ ఆసక్తికరం. ప్రస్తుతం యూత్ స్టార్ నితిన్ సరసన %-%రాబిన్ హుడ్%-% చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా తర్వాత కూడా అవకాశాలున్నాయి. దిగ్గజ దర్శకుడు డేవిడ్ దావన్‌తో శ్రీలీల ఓ హిందీ సినిమలో నటించాల్సి ఉంది. కానీ రకరకాల కారణాలతో ఇది కుదరలేదు. మేకర్స్ శ్రీలీలకు మొదట ఈ చిత్రాన్ని ఆఫర్ చేశారు. కానీ తనకు డేట్స్ లేకపోవడంతో సినిమా నుండి తప్పుకుంది. మహేష్ - రవితేజ లాంటి పెద్ద హీరోలతో ఆఫర్లు తనకు పెద్ద విజయాలను అందిస్తాయని ఆశించింది. కానీ అవన్నీ ఫ్లాపులయ్యాయి. ఇప్పుడు నితిన్ తో తాజా చిత్రాన్ని శ్రీలీల అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. నితిన్ ఎనర్జీకి తగ్గట్టుగా శ్రీలీల డ్యాన్సులతో ఆకట్టుకోగలదు.

# వారికి ప్రత్యేక స్థానం! మలైకా పోస్ట్ ఎవరినుద్దేశించి?



చాలా కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న అర్జున్ కపూర్ - మలైకా అరోరా జంట విడిపోయారని ఇటీవల కథనాలొచ్చిన సంగతి తెలిసిందే. వారి రిలేషన్ స్టాటస్ గురించి రకరకాలుగా పుకార్లు షికార్ చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో మలైకా ఇటీవల తన ఇన్‌స్టా కథనంలో ఒక రహస్య పోస్ట్‌ను షేర్ చేసారు. దాని సారాంశం ఇలా ఉంది. "మీ ఆనందంలో పాలుపంచుకునే వారి పట్ల శ్రద్ధ వహించండి.. మీ బాధను అనుభవించండి.. వారు మీ హృదయంలో ప్రత్యేక స్థానానికి నిజంగా అర్హులు" అని పోస్ట్‌లో ఉంది.. మలైకా ఎవరి పేరును దీనికి జత చేయలేదు. క్యాప్షన్‌ను చేర్చలేదు. కానీ అర్జున్ కపూర్ నుంచి విడిపోయిందనే పుకార్ల కారణంగా మలైకా పేరు చర్చనీయాంశంగా మారింది. అంతకుముందు మలైకా అరోరా గత నెలలో అర్జున్ పుట్టినరోజు వేడుకలు అతడి నివాసంలో సెలబ్రేట్ చేయగా వాటికి స్కిప్ చేసింది. ఇది బ్రేకప్ పుకార్లకు ఆజ్యం పోసింది. మలైకా బర్త్ డే వేడుకలను అర్జున్ స్కిప్ కొట్టాడు. ఈ రెండు సందర్భాలు సందేహాలను రాజేసాయి. తన బ్రేకప్ గురించిన చర్చ పేరుతో ఆన్ లైన్ లో ఎలాంటి ప్రతికూలతను వ్యాప్తి చేసారో చెబుతూ మలైకా కలతకు గురైంది. గతంలో హలో మ్యాగజైన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంటర్నెట్ విషపూరిత స్వభావం గురించి మలైకా వెల్లడించింది. నేను ఒక మెకానిజం లేదా షీల్డ్‌ను అభివృద్ధి చేసాను.. ఇక్కడ ప్రతికూలత నన్ను ప్రభావితం చేయనివ్వదు! అని మలైకా వెల్లడించింది. నేను పని చేసే చోట.. సోషల్ మీడియా లేదా ట్రోల్‌లు అన్నిటి నుండి నన్ను రక్షించుకున్నాను. నేను ఆ ప్రతికూల శక్తిని తెలుసుకున్న మరుక్షణం వాటికి దూరంగా ఉంటాను. ఇది నేను కాలక్రమేణా నేర్చుకున్న నైపుణ్యం. గతం.. అది నన్ను ప్రభావితం చేస్తుంది. ప్రభావితం చేయదని చెబితే అది అబద్ధం. నేను మనిషిని.. ఏడుస్తాను.. బ్రేక్ అవుతాను.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in